మహిళా రక్షణ కోసం పోర్టల్

●అవగాహనతో ముందుకు సాగాలి ●రాష్ట్రపతి ఆమోదం రాగానే దిశ చట్టం అమలు ● మహిళా భద్రతకు అన్ని రకాల చర్యలు ● 4యు-4ఎస్ వెబ్‌సైట్ ప్రారంభంలో సీఎం జగన్

అమరావతి, ఆంధ్రప్రభ: నేడు ప్రతి ఒక్క ఆడపడుచు చేతిలోనూ స్మార్టు ఫోన్ ఉందని, ఆ ఫోన్ల వల్ల ఒనగూరే మంచిచెడులను తెలిజేయడంతోపాటు ఏదైనా జరిగినప్పుడు ఎలా ఎదుర్కోవాలన్న దానిపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా 4యు-4ఎస్ అనే వెబ్ పోర్టల్‌ను ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి వైయస్ జగన్ స్పష్టంచేశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం మహిళలపై సైబర్ నేరాల నిరోధానికి చర్యలు, మహిళల రక్షణ కోసం ఈ-రక్షా బంధన్ కార్యక్రమాలను రాఖీ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాఖీ పండుగ సందర్భంగా రెండు కార్యక్రమాలను మొదలు పెట్టామన్నారు. వాటిలో ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు చేసుకోవడం ఒకటైతే, పోలీస్ శాఖకు చెందిన పోర్టల్‌ను ప్రారంభించడం రెండోదన్నారు. ఇప్పుడు ప్రారంభిస్తున్న వెబ్ పోర్టల్ ద్వారా రాబోయే నెల రోజులపాటు అనేక రకాల నిపుణులతో అవగాహన కల్పిస్తామని తెలిపారు. కోవిడ్ సమయంలో ఇంట్లో ఉండే అవకాశం వచ్చింది కాబట్టి మనకు చూసి అవగాహన పెంచుకునే అవకాశం కూడా కలుగుతుందన్నారు. మరీ ముఖ్యంగా హెరాస్‌మెంట్‌ను ఎలా ఎదుర్కోవాలన్న దారిపై అవగాహన కల్పిస్తారన్నారు. సైబర్ నేరాలు, వైట్ కాలర్ నేరాలు తదితర అంశాలపై కూడా అవగాహన కల్పించడం జరుగుతున్నదన్నారు. ఏఏ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు..ఏఏ యాప్‌ల వల్ల ఇబ్బందులు వస్తాయన్నదానిపై అవగాహన కల్పిస్తామన్నారు. నేరం జరిగినప్పుడు ఎక్కడ..ఎలా..ఫిర్యాదు చేయాలన్నదానిపై ఇప్పటికీ చాలా మందికి తెలియని పరిస్థితి ఉందన్నారు. దీనిపై కూడాఅ వగాహన కల్పిస్తామన్నారు. దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం, దిశ కాల్ సెంటర్‌కు చేయడం, సైబర్ మిత్ర వాట్సాప్ నంబర్ల ద్వారా సహాయం పొందడం వంటివి చేయవ చ్చన్నారు. ఇవి కాకుండా దిశ పోలీస్ స్టేషన్లు కూడా ఉన్నాయని, ఈ స్టేషన్ల పరిధిలో ఎక్కడైనా ఫిర్యాదు చేసే అవకాశం ఉందన్నారు. వెంటనే చర్యలు కూడా తీసుకుంటారని గుర్తుంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమం వల్ల సైబర్ నేరాలు అరికట్టడానికి ఇంకో అడుగు ముందుకేసినట్లవుతుందన్నారు. మహిళల భద్రత కోసం దిశ చట్టం, దిశ యాప్‌లను తీసుకొచ్చామని స్పష్టంచేశారు. దిశ చట్టం కోసం రాష్ట్ర ప్రభుత్వ పరంగా చేయాల్సినవి అన్నీ చేశామని, రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురుచూస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకూ 18 దిశ పోలీస్ స్టేషన్లు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లను కూడా పెట్టామన్నారు. ఈలోపల ఈ తరహా కేసుల్లో దిశ చట్టం ప్రకారం నిర్దేశిత సమయంలో విచారణ, దర్యాప్తులు పూర్తిచేస్తున్నామ న్నారు. రాష్ట్ర చరిత్రలో మహిళలకు ఇంత ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం మరొకటి లేదన్నారు. అధికారంలోకి రాగానే 50 శాతం రిజర్వేషన్లు మహిళలకు కేటాయించా మన్నారు. నామినేటెడ్ పదవులు, ప్రభుత్వ కాంట్రాక్టులు, సర్వీసుల్లో వారికి 50 శాతం రిజర్వేషన్ ఇచ్చామని గుర్తుచేశారు. తాము అధికారంలోకి రాకముందు రాష్ట్రవ్యాప్తంగా 4,300 బెల్టు షాపులు ఉండేవని, ఆ దారి గుండా మహి ళలు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడేవారని చెప్పారు. ఈనేపథ్యంలోనే బెల్టు షాపులను పూర్తిగా నిర్మూలించడంతో పాటు ప్రభుత్వమే మద్యం దుకాణాలను అమ్మేలా, అదికూడా నిర్ణీత సమయంలో మాత్రమే అమ్మకాలు కొనసాగేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

ఇదే క్రమంలో 4ఎస్- 4యు పోర్టల్ ద్వారా కూడా మహిళలకు మరింత మంచి జరగాలని సీఎం జగన్ ఆకాంక్షించారు. మహిళలకు మంచి జరగాలనే భావనతోనే హోం మంత్రి పదవిని కూడా ఒక మహిళకు ఇచ్చామన్నారు. అలాగే ప్రతి గ్రామంలోనూ ఒక మహిళా పోలీసును ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి మేకతోటి సుచరి, డీజీపీ గౌతమ్ సవాంగ్, సీఐడీ అడిషనల్ డీజీ సునీల్ చంద్రకుమార్, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, ఎమ్మెల్యే విడదల రజని, రాష్ట్ర మాల మహానాడు కార్పొరేషన్ ఛైర్మన్ పెదపాటి అమ్మాజీ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి రాఖీ కట్టిన మహిళా నేతలు

మానవత్వం కనుమరుగవుతున్న నేటి రోజుల్లో సనాతన సంప్రదాయాలు వాటిని ఇంకా మనకు గుర్తుచేసుకునేలా చేస్తున్నాయని, అందుకు అందరూ గర్వపడాలని సీఎం జగన్ అన్నారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సోమవారం రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. రాఖీ పండుగను పురస్కరించుకుని ముఖ్యమంత్రికి అనేక మంది మహిళా నేతలు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ, మహిళల పట్ల సమాజంలో ఎదురవుతున్న ఇబ్బందు లను మనమంతా కలసికట్టుగా ఎదిరించి నిలబడాలన్నారు. ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం ఇవ్వాలని చెప్పారు. ఒక మహిళ పట్ల మనం అసభ్యకరంగా ప్రవర్తించే పరిస్థితులు క్రమక్రమంగా తగ్గాలన్నారు. ఒక క్రమశిక్షణ కలిగిన జీవితాన్ని అలవర్చుకోవడం, ఎదుటివారిని గౌరవించడం వంటి వాటితోనే ఇవన్నీ సాధ్యమవుతాయన్నారు. మహిళా రక్షణకోసం ఈ రాఖీ పండుగ పర్వదినాన్ని మొదలుకుని అందరం కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రికి రాఖీ కట్టిన వారిలో హోం మంత్రి మేకతోటి సుచరిత, మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ, ఎమ్మెల్యేలు విడదల రజని, ఉషా శ్రీ చరణ్, మాల కార్పొరేషన్ ఛైర్మన్ అమ్మాజీ, పలువురు విద్యార్థినులు, మహిళలు ఉన్నారు.

గవర్నర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం జగన్

అమరావతి, ఆంధ్రప్రభ: గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం గవర్నర్‌కు ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవుడు ఆయుం ారోగ్యాలను ప్రసాదించాలని, జీవితంలో సంతోషం నింపాలని కోరుకుంటున్నానంటూ సీఎం తెలిపారు.

గవర్నర్‌కు దత్తాత్రేయ శుభాకాంక్షలు

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచం దన్ విశేష అనుభవజ్ఞుడే కాక శాంతి స్వభావుడని హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ కొనియాడారు. ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ పుట్టిన రోజును పురస్క రించుకొని సోమవా రం దత్తాత్రేయ శుభా కాంక్షలు తెలిపారు.

కేజీబీవీ ప్రవేశాలకు దరఖాస్తుల గడువు పెంపు

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో ఉన్న 352 కస్తూర్బా గాంధీ విద్యాల యాల్లో(కేజీబీవీ) 7, 8వ తరగతులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖాళీలు ఉన్న సీట్లలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ గడువును పొడిగిస్తు న్నట్లు సమగ్ర శిక్షరాష్ట్ర పథక సంచాలకులు వాడ్రేవు చినవీరభద్రుడు తెలిపారు. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో దరఖాస్తుల స్వీకరణ తేదీలను ఆగస్టు 3 నుంచి 20వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకో వాలని సూచించారు. పేద, అనాథ, బడి బయటి పిల్లలు, డ్రాపౌట్(మధ్య లో బడి మానేసిన వారు) బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారరు. ఆన్ లైన్ దర ఖాస్తులను వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చన్నారు. ఎంపికైన విద్యార్థినులకు ఫో న్ మెసేజ్ ద్వారా సమాచారం అందిస్తామ న్నా రు.సందేహాల కోసం 94943 83617, 94412 70099 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

వెటర్నరీ వర్సిటీ వీసీగా పద్మనాభరెడ్డి

అమరావతి, ఆంధ్రప్రభ : తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర వెటర్నరీ యూనివర్శిటీ వైస్ చాన్స్‌లర్‌గా డాక్టర్ వెలుగోటి పద్మనాభరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం తరపున రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పద్మనాభరెడ్డి గతంలో అదే యూనిర్శి టీలో డెయిర్ సైన్స్ డీన్‌గా, ప్రొఫెస ర్‌గా పనిచేశారు. ఈ పదవిలో పద్మనాభరెడ్డి మూడు సంవత్సరాలపాటు కొనసాగనున్నారు.

NELCAST LIMITED

CIN : L27109AP1982PLC003518

Regd. Office: 34, Industrial Estate, Gudur - 524 101. **Tel :** 08624 - 251266. **Fax :** 08624 - 252066. **Website :** www.nelcast.com **Email:** nelcast@nelcast.com

NOTICE OF THIRTY EIGHTH ANNUAL GENERAL MEETING

Notice is hereby given that the Thirty Eighth Annual General Meeting of the Members of Nelcast Limited will be held on **Thursday, the 27th August 2020 at 3.30 PM** through Video Conferencing (VC) / Other Audio Visual Means (OAVM).

In view of the continuing COVID-19 pandemic and the restrictions imposed on the movement of people, the Ministry of Corporate Affairs ("MCA') vide its circular dated May 05, 2020 read with circulars dated April 08, 2020 and April 13, 2020 and SEBI vide its Circular No. SEBI/HO/CFD/CMD1/CIR/P/2020/79 dated May 12, 2020 (collectively referred to as Applicable Circulars") have permitted the holding of the AGM through VC/OAVM. Accordingly, the AGM will be convened through VC/OAVM and the business may be transacted through voting by electronic means in compliance with applicable provisions of the Act read with applicable circulars. A person, whose name is recorded in the register of members or in the register of beneficial owners maintained by the depositories as on the cut-off date i.e. (Thursday) 20th August 2020 only shall be entitled to avail the facility of 'remote e-voting' or voting at the AGM. The Company has engaged National Securities Depository Limited (NSDL) for facilitating voting through electronic means i.e. remote e-voting and voting on the date of the AGM. For detailed instructions on attending the AGM through VC/OAVM, members / shareholders are requested to go through the Notice of AGM.

Pursuant to the Applicable Circulars and Rule 20 of Companies (Management and Administration) Rules, 2014, the Annual Report 2019-20 and Notice of the 38th AGM are being sent in electronic mode to Members whose e-mail address is registered with the Company / Registrar and Transfer Agents or with the Depository Participant(s). The above documents are also being made available on the website of the Company at www.nelcast.com, the websites of BSE Limited at **www.bseindia.com** National Stock Exchange of India Limited at **www.nseindia.com** and NSDL website at **www.evoting.nsdl.com**.

The Members are hereby informed that:

(i) The ordinary and special business as set out in the Notice of AGM shall be transacted through remote e-Voting or e-Voting at the AGM.

(ii) The 'remote e-voting' period commences on (Sunday) 23rd August 2020 (9:00 AM) and ends on (Wednesday) 26th August 2020 (5.00 PM). Member may note that remote e-voting shall not be allowed beyond the above said period.

(iii) During this period, existing members and persons who have acquired shares and become members of the company after the despatch of notice, holding shares either in physical form or dematerialized form as on the cut-off date (Thursday) 20th August 2020 may cast their vote electronically on the business set forth in the notice of the AGM through NSDL e-voting system in the manner detailed in the AGM Notice.

(iv) Members who have cast their vote by remote e-voting prior to the AGM may attend/participate in the AGM through VC/OAVM but shall not be entitled to cast their vote again.

(v) Members may access the NSDL e-voting system at the weblink : **www.evoting.nsdl.com** under shareholders/members login. The same link is valid for joining the AGM on the meeting day. The detailed instructions for the remote evoting process, joining the AGM and e-voting during the AGM are given in the Notice of the AGM.

(vi) Members are permitted to join the AGM through VC/OAVM, 15 minutes before the scheduled time of commencement of the meeting and upto 15 minutes after such scheduled time.

(vii) Those members whose e-mail ids are not registered with the depositories for obtaining login credentials for e-voting are requested to send required details and documents as described in the AGM Notice to **evoting@nsdl.co.in** or contact our Registrar & Share transfer agents.

(viii) The documents referred to in the AGM notice are available for inspection. Members may write to the Company's e-mail id **nelcast@nelcast.com**

(ix) Mr.P.R. Lakshmi Narayanan, Practicing Company Secretary has been appointed as the Scrutinizer to scrutinize the 'remote e-voting' process and voting at the AGM, in a fair and transparent manner.

(x) The Results declared along with the report of the Scrutinizer shall be placed on the website of the Company at **www.nelcast.com** and on the website of NSDL **www.evoting.nsdl.com** immediately after the declaration of result by the Chairman or a person authorized by him. The results shall also be immediately forwarded to BSE Limited, Mumbai and The National Stock Exchange of India Limited, Mumbai

(xi) Shareholders who would like to express their views/ask questions during the meeting may register themselves as a speaker and may send their queries and request mentioning their name, demat account number/folio number, email id, mobile number at **nelcast@nelcast.com** at least 5 days in advance before start of the meeting i.e by 22nd August 2020 by 3.30 PM.

For any query/ clarification or issues regarding remote e-voting / e-voting during the AGM, please refer the Frequently Asked Questions ("FAQs") and e-voting manual available at **www.evoting.nsdl.com**, or call on toll free no.1800-22-990 or can contact NSDL at evoting@nsdl.co.in . You may also send queries relating to remote e-Voting to Mr.Amit Vishal, Senior Manager – NSDL at **amitv@nsdl.co.in** / 022-24994360 / +91 9920264780 or Mr.Sagar Ghosalkar, Assistant Manager-NSDL at **sagar.ghosalkar@nsdl.co.in** / 022-24994553/ +91 9326781467.

By order of the Board
For NELCAST LTD.

Place : Gudur
Date : 3rd August, 2020

(S.K. SIVAKUMAR)
Company Secretary.

సాఫీగా ఇసుక రవాణా

●ఆటంకాలు లేకుండా చూడాలి
●ఇసుక విధానం క్షేత్రస్థాయిలో పారదర్శకంగా ఉండాలి
●మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

అమరావతి, ఆంధ్రప్రభ : గుర్తింపు పొందిన జలవనరుల నుంచి ట్రాక్టర్లు, ఎడ్లబండ్ల ద్వారా ఇసుకను ఉచితంగా తీసుకెళ్లే అంశంపై ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని పంచాయతీరాజ్, మైనింగ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తాడేపల్లిలోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం ఇసుక విధానంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినియోగదారులకు అత్యంత పారదర్శకంగా ఇసుకను చేరువ చేయడానికి అన్ని చర్యలూ చేపట్టాలన్నారు. ఇసుక పాలసీని మరింత పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. నాడు-నేడు, ఉపాధి హామీ పనుల కోసం ఎక్కడా ఇసుక కొరత లేకుండా చూడాలని మంత్రి స్పష్టం చేశారు. వర్షాకాలం మొదలైన నేపథ్యంలో ఎవరికీ ఇబ్బంది లేకుండా ఇసుకను అందించే విధంగా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాల నుంచి ఇసుకను బుక్ చేసుకునే సందర్భంలో ఎటువంటి ఇబ్బందులూ లేకుండా సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలని సమీక్షలో పాల్గొన్న ఇసుక వ్యవహారాలను పర్యవేక్షించే కమిటీ సభ్యులు, మంత్రులు కొడాలి నాని, పేర్ని నానిలు అధికారులకు సూచించారు. అదే విధంగా ఇసుక రవాణ, ఓపెన్ రీచ్‌లలో ఇసుక తవ్వకాలపై సమీక్షలో చర్చించారు. ఏదేమైనా ఇసుక రవాణ, తవ్వకాలలో ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా అధికారులు వ్యవహరించాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో మైనింగ్ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణద్వివేది, ఏపీఎండీసీ ఎండీ హరినారాయణ్, మైనింగ్ డీజీఎం వెంకటరెడ్డితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రాంతీయ వైషమ్యాలు సృష్టించవద్దు

●అమరావతి రాజధాని రైతుల ఆందోళనకు కాంగ్రెస్ మద్దతు
●ఏపీసీసీ అధ్యక్షులు శైలజానాథ్ డిమాండ్

అమరావతి ఆంధ్రప్రభ : మూడు రాజధానుల అజెండా వల్ల ప్రాంతీయ వైష మ్యాలు తలెత్తే ప్రమాదం ఉందని, ఇది రాష్ట్రాభివృద్ధికి ఆటంకంగా మారే అవ కాశం ఉందని, ఏపీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సాకే శైలజానాథ్ ఆందోళన వ్యక్తం చేశా రు. ఏపీసీసీ కార్యాలయం విజయవాడ ఆం ధ్రరత్నభవన్ నుంచి ఆయన ఈ మేరకు సోమ వారం ప్రకటన చేశారు. మూడు రాజధానుల అజెండా తో ముందుకు వెళుతున్న సీఎం జగన్ మరోసారి ఆలోచిం చాలన్నారు. చంద్రబాబు తీసుకున్న ఏకపక్ష నిర్ణయం తరహాలో విశాఖను కార్యనిర్వాహక రాజధాని పేరుతో తరలించే ప్రయత్నం చేయడం అలానే ఉందని ప్రజలు భావిస్తున్నారని, ప్రభుత్వాలు మారినప్పుడల్లా రాజధానులు మారుస్తూ ఉంటే ఎవరు బాధ్యత వహిస్తారని జగన్, చంద్రబాబులను ఆ ప్రకటనలో ఆయన ప్రశ్నించారు. రాజధాని చంద్రబాబు, జగన్ కుటుంబ వ్యవహారం కాదని, ఇది ప్రజల విషయంగా కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూర్చుని మాట్లాడు కుందామని సలహా ఇచ్చారు. అమరావతి రాజధాని రైతుల ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, 25 జిల్లాల ఇన్‌చార్జిలతో సోమవారం నిర్వహించిన వర్చువల్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నామనిఆయన తెలిపారు.

మళ్లీ ఎన్నికలకు పోవాలి : తుల సి రెడ్డి

రాజ ధానిని మారు స్తామని ఎన్నికలకు ముందు జగన్ చెప్పి ఉంటే ఆయన సీఎం అయి ఉండే వారు కాదని, కాబట్టి అసెంబ్లీ ని రద్దు చేసి రాజధాని మార్పు అనే ఏకైక ఎజెండాపై ఎన్నికలకు పోవా లని ఏపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఏపీసీసీ కార్యాలయం విజయవాడ ఆంధ్రరత్నభవన్ నుంచి ఆయన ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన చేస్తు మాట మీద నిలబడడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు.

అన్నగా ఉంటానని కన్నీరు పెట్టిస్తావా?

●సీఆర్డీఏను రద్దు చేసిన వారికి పాలించే హక్కు లేదు
●అమరావతి ఉద్యమంలో పవన్ కల్యాణ్ ప్రత్యక్ష పోరాటానికి రావాలి
● అమరావతి మహిళా జేఏసీ డిమాండ్

అమరావతి, ఆంధ్రప్రభ : ఒక అన్నగా, తమ్ముడిగా ఆదుకుంటానని ఆనాడు మాట ఇచ్చిన వ్యక్తి ఇప్పుడు ఆ మాట తప్పి రాఖీ పండుగ రోజు మహిళలను కన్నీరు పెట్టిస్తున్నారని అమరావతి పరిరక్షణ సమితి మహిళా జేఏసీ ఆవేదన వ్యక్తం చేసింది. సోమవారం విజయవా డలోని అమరావతి జేఏసీ కార్యాలయంలో మహిళా జేఏసీ నేతలు రక్షా బంధన్ సందర్భంగా మోడీ, జగన్ మాస్క్‌లు ధరించిన వారికి రాఖీలు కట్టి వినూత్నంగా నిర సన తెలిపారు. అనంతరం మహిళా జేఏసీ నేతలు దర్గాభ వానీ మాట్లాడుతూ రాజధాని అంశాన్ని ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం వినియోగించుకుం టుందని కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఒకే బాటలో నడుస్తూ ప్రజలను మోసంచేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నా కేంద్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. మహిళల కన్నీరు రాష్ట్రానికి, దేశానికి అరిష్టమని దుర్గాభవానీ పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మహిళా నేత సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ సీఆర్డీఏ రద్దు చేసిన వారికి పాలించే హక్కు లేదని ప్రధాని, ముఖ్యమంత్రులు రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. అమరావతి ని రాజధానిగా కొనసాగించాలని ఆందోళన చేస్తూ కన్నీరు పెడుతున్న మహిళలు పాలకు లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. స్వార్థ రాజకీయ ప్రయోజనా ల కోసం రాజధాని మూడు ముక్కలుగా చేయడం సరికా దని హితువు పలికారు. గతంలో ఎన్నడూ అమరావతిని ముఖ్యమంత్రి వ్యతిరేకిస్తు న్నట్లు స్పష్టం చేయలేదని, ఇప్పుడు ఇలాం టి నిర్ణయం ఎందుకు తీసుకున్నారని నిల దీశారు. మరోవైపు బీజేపీ నేతలు ద్వంద విధానాలు వీడి అమరావతి రైతుల పక్షాన నిలవాలని సూచించారు. రైతులను ముఖ్య మంత్రి నేరుగా పొడిస్తే బీజేపీ వెన్నుపోటు పొడిచిం దని ధ్వజమెత్తారు.

పవన్ కళ్యాణ్ రైతులకు అండగా ఉంటామని చెప్పడం హర్షనీయ మని అయితే ఆయన ప్రత్యక్ష ఉద్యమంలో తమతో కలిసి పోరాటం చేయా లని సూచించారు. జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ గద్దె అనురాధ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు రాఖీ పండుగను కూడా జరుపుకోలేని దుస్థితిని ఈ ప్రభు త్వం కల్పించిందని విమర్శించారు. ఒక్క రాజధాని నిర్మా ణానికే దిక్కులేనప్పుడు మూడు రాజధానులు ఎలా చేస్తారని నిలదీశారు. కరోనా విలయ తాండవం చేస్తున్న సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఇటు వంటి సమయంలో రాజధాని మార్పు ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రధాని, ముఖ్యమంత్రి చరిత్రకారులుగా నిలవాలే కానీ చరిత్ర హీనులుగా మిగిలిపోకూడదని హితువు పలికారు. న్యాయ వ్యవస్థపై తమకు నమ్మకముందని రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులను ఆదుకుంటుందన్న ధీమాను గద్దె అనురాధ వ్యక్తం చేశారు. ఈ రాఖీ ప్రొటెస్ట్ కార్యక్రమంలో మహిళా జేఏసీ నేతలు రమాదేవి, సుచిత్ర పాల్గొన్నారు.

కొత్త చట్టం నిరుపయోగం

●ఎంపీ రఘురామ కృష్ణరాజు

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : ఏపీసీఆర్డీఏ ద్వారా రైతులకు వచ్చిన అధికారాలను కాలరాసేందుకు ప్రభుత్వమే కుట్ర పన్నుతోందని, కొత్త చట్ట సవరణ ద్వారా అన్న దాతలకు దక్కేది గుండుసున్నాయేనని నర్సాపురం పార్లమెంట్ సభ్యులు కను మూరి రఘురామకృష్ణ రాజు అభిప్రాయపడ్డారు. అమరావతి మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ పేరుతో రైతులను దగా చేసే ప్రయత్నం జరుగు తోందని సోమవారం ఆయన ఢిల్లీలో విలేకరుల సమావేశంలో చెప్పుకొచ్చారు. పరిపాలన వికేంద్రీకరణ కోసం మూడు రాజధానులు అనేది కేవలం కంటితు డుపు వివరణ అని ఎంపీ తెలిపారు. కొత్త రాష్ట్రానికి ఒకే రాజధాని ఉండాలని విభ జన చట్టంలో స్పష్టంగా ఉందని ఆయన నొక్కి చెప్పారు. సెక్షన్ 94(3) ద్వారా ఒకే రాజధానిలో రాజ్‌భవన్, హైకోర్టు, అసెంబ్లీ వంటి భవనాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిధులిస్తోందని, ఆ మేరకు కేంద్రం నిధులు కూడా మంజూరు చేసిందని గుర్తు చేశారు. రైతులకు న్యాయం చేయాలనుకుంటే సుమారు 80, 90 వేల కోట్లు ఇవ్వాల్సి ఉంటుందని, దానికి బదులు 4, 5 వేల కోట్లతో అమరావతి రాజధాని పూర్తి చేయవచ్చని వివరించారు. ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య పెన్షన్ 250 రూపాయలు పెంచేందుకే రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బు లేనప్పుడు వేల కోట్లతో మూడు రాజధానుల నిర్మాణం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. రాష్ట్రంలో నాలుగు జోన్లు ఏర్పాటు చేస్తామన్న హామీ మేరకు ముందుకు వెళితే అభివృద్ధి సాధ్యం కానీ మూడు రాజధానుల వల్ల సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.